

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన తహశీల్దార్

మొదటి పేజీ తరువాయి...

పరీక్షల మాదిరిగానే ఇవికూడా ఉంటాయి కానీ సెంటర్ మార్పు ఉంటుంది అనే ఆలోచన తో ఉండాలి అని తెలిపారు సమయపాలన పాటించి అనవసర ఆందోళన లేకుండా చూసుకోవాలని పరీక్షలకు బయలు దేరేటప్పుడు అవసరమైన ఫ్యాడ్ పెన్నులు పెన్సిల్ హల్ టికెట్ తీసుకు వెళ్ళాలి అన్నారు సమయాన్ని వృథా చేయకుండా ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదివి సమాధానాలు వ్రాయాలని సూచించారు అనంతరం వంటగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టలని ఆదేశించారు తహశీల్దార్ వెంట ఆర్ ఐ ఏజజోద్దీన్ కేజీబీవీ ఎస్ఓ కవిత తదితరులు ఉన్నారు.




## ప్రజా భవన్ ముట్టడికి బయలుదేరిన అంగన్వాడీ సిబ్బందిపై కేసు నమోదు

**రామకృష్ణాపూర్, మార్చి 4(ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని ప్రజా భవన్ ముట్టడి కోసం బయలుదేరిన రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన 11 మంది అంగన్వాడి సిబ్బందిని మంగళవారం రామకృష్ణాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విరంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నందున ముందస్తు చర్యలో భాగంగా అదుపులోకి తీసుకోని పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అంగన్వాడీ సిబ్బంది పై యు/ఎస్.ఈ.సి-170 ఆఫ్ బి.ఎన్.ఎస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపారు.

## బాసరలో బిజెపి నాయకుల విజయోత్సవ సంబరాలు

మొదటి పేజీ తరువాయి...

వివేకానంద చౌరస్తాలో బిజెపి పార్టీ నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంచారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సతీష్ రావు బాసర మండల ప్రెసిడెంట్ పి సాయినాథ్ మాజీ జెడ్పిటిసి పోగుల రాజేశ్వర్ సిహెచ్ సాయినాథ్ రమేష్ ముఖిడి శంకర్ జిడ్డు సుభాష్ మనోహర్ రావు బిజెపి నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# బాధిత జర్నలిస్టుపైనే కేసు నమోదు

### అధికారపార్టీ నాయకుల మెప్పు కోసం పోలీస్‌ల అత్యుత్సాహం

### పోలీస్‌ల తీరుపై విమర్శలు గుప్పిస్తున్న జర్నలిస్టు సంఘాలు

**ప్రజాజ్యోతి మార్చి 4 (చెన్నూర్)** ఇటీవలే కత్తరశాల మల్లిఖార్జున స్వామి ఆలయ హుండి లెక్కింపులో భాగంగా కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్ట్ శ్రీధర్ పై కొందరు కాంగ్రెస్ నాయకులు దాడి చేయగా, అధికారపార్టీ నేతల మెప్పు కోసం చెన్నూర్ పోలీస్ లు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ భాధిత జర్నలిస్ట్ శ్రీధర్ తో పాటు అతని కుటుంబ సభ్యులు సన్నిహితులపై కేసు నమోదు చేయడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఉన్నతమైన స్థాయిలో ఉండి భాదితులకు న్యాయం చేయాల్సిన వారే ఇలా చేయడం సమంజసం కాదని, దాడి సమయంలో లేని శ్రీధర్ సన్నిహితులపై కూడా పోలీస్ లు కేసు నమోదు చేయడం పలు అనుమానాలకు తావిస్తున్నాయని, విషయం తెలిసిన పలువురు జర్నలిస్టులు ఇదేంటని ప్రశ్నించగా, అధికార పార్టీ నాయకుల ఒత్తిడి కారణంగానే కేసు నమోదు చేసినట్లు పేర్కొనగా, పోలీస్ ల మాటలు ఆ నోటా ఈ నోటా నేడు స్థానికంగా చర్చనీయం అవుతున్నాయి. అధికారపార్టీ నేతల ఒత్తిడి ఉన్నంత మాత్రాన అమాయకులపై కేసులు నమోదు చేయడం ఏంటని, ఎలాంటి తప్పు చేయని వారు కూడా ఆవేదన చెందుతున్నారని, గతంలోనూ ఇదే పోలీస్ లు పలువురు జర్నలిస్తులపై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన దాఖలాలు ఉన్నాయని, అందువల్ల నేడు స్థానిక జర్నలిస్టులు భయాందోలనలకు గురవుతున్నారని, అధికారపార్టీకి లొంగే అధికారులు సామాన్య ప్రజలకు ఏమి న్యాయం చేస్తారాని ఇప్పటికైనా అమాయకుడైన జర్నలిస్ట్ శ్రీధర్ అతని కుటుంబ సభ్యులు సన్నిహితులపై నమోదు చేయబడిన కేసులు వెంటనే కొట్టివేయాలని, లేని పక్షంలో జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని పలువురు జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు.



**ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగమే: జర్నలిస్ట్ శ్రీధర్, చెన్నూరు**

అధికారపార్టీకి లొంగి చెన్నూర్ పోలీసులు ముమ్మాటికీ అధికార దుర్వినియోగమే చేస్తున్నారు. నా వృత్తిలో భాగంగా వార్తా సేకరణకు వెళ్లిన నాపై ఐదు రోజుల క్రితం కొందరు కాంగ్రెస్ నేతలు దాడి చేయగా, చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాను. కానీ మరునాడు నాపైనే కేసు నమోదు అయినట్లు తెలియడంతో తోటి జర్నలిస్టుల సహకారంతో వెళ్లి సీఐని ఇదేంటని అడిగితే అధికారపార్టీ ఒత్తిళ్ళ కారణంగానే కేసులు నమోదు చేసినట్లు నిర్మొహమాటంగా పోర్కొనగా, మేము ఆశ్చర్యానికి గురయ్యాము. ఇలా అధికారపార్టీకి లొంగి అమాయకులపై కేసులు నమోదు చేయడం దారుణం. ఇప్పటికైనా మాపై బనాయించిన అక్రమ కేసులు కొట్టివేసి, మాకు న్యాయం చేయాలి. లేని పక్షంలో పోలీస్ స్టేషన్ ఎదురు జర్నలిస్టుల సంఘాలతో కలిసి ఆందోళనలు చేపడతాం.

# అంగన్వాడీల అరెస్టు అన్యాయం

**బెల్లంపల్లి, మార్చి 04(ప్రజాజ్యోతి)** అంగన్వాడి యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మినీ నుండి మెయిన్ అంగన్వాడీ టీచర్స్ అయినా అంగన్వాడి టీచర్స్ హైదరాబాదులో నీ ప్రజావాణిలో తమ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడానికి బయలుదేరిన టీచర్లను తాండూర్ మండల్ లోని మాదారం పోలీస్ స్టేషన్లో విజయలక్ష్మిని తాండూర్ పోలీస్ స్టేషన్లో శ్యామల శోభ టీచర్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు పోలీసులు తరలించారు, ఈ సందర్భంగా దాగం రాజారాం సిఐటియు మంచిర్యాల్ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ మినీ నుండి మెయిన్ అయిన అంగన్వాడీ టీచర్స్ కు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఈ అంగన్వాడి సెంటర్ లో కూడా ఆయాలను నియమించాలని అంగన్వాడీకి ఉన్నటువంటి సదుపాయాలు కల్పించాలని హైదరాబాదులోని ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని అడగడానికి వెళు




_తున్నటువంటి టీచర్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం అన్యాయం ఈ అరెస్టులతోటి అంగన్వాడి ఉద్యమాన్ని ఎవరు ఆపలేరు ఇలా అరెస్టు చేయడం ద్వారా సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలను దశలవారీగా ఉధృతం చేస్తాము దీనికి అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుంది అని అన్నారు.



## మీసేవ కేంద్ర్రాలను తనిఖీ చేసిన రెవెన్యూ శాఖ

**బెల్లంపల్లి, మార్చి 04(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలోని ఐబి బోయపల్లి బోర్డు లో ఉన్న మీసేవ కేంద్రాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజన్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ సోమవారం ప్రజావాణిలో మీ సేవ కేంద్రాల పై వచ్చిన ఫిర్యాదు మేరకు తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ ఆదేశాల మేరకు మీసేవ కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించామని ధ్రువీకరణ పత్రాలు రిజిస్ట్రేషన్ల కోసం ప్రభుత్వం నిర్ణయించిన ధరలే అమలవుతున్నాయా లేదా అని ఆరా తీశామని ఏ సేవలకు ఎంతెంత ఫీజు చెల్లించాలో ధరల బోర్డులు తప్పకుండా అందరికీ కనపడేలాగా ఉండాలని వినియోగదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలను పాటించలని మీ సేవ కేంద్రాల నిర్వహకులకు తెలిపాము అన్నారు.





## జనరల్ మేనేజర్‌కి సన్మానం

**బెల్లంపల్లి, మార్చి 04(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ నూతనంగా పదజనరల్ మేనేజర్వీ బాధ్యతలు స్వీకరించిన ఎం.విజయభాస్కర్ రెడ్డి ని సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ బెల్లంపల్లి (గోలేటి)ఏరియా కాంట్రాక్టర్స్ అధ్వర్యంలో మంగళవారం రోజున గోలేటిలోని ఏరియా జీఎం కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛమ్ ఇచ్చి శుభోదయం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు ముక్కు గోపికృష్ణారెడ్డి, ఆది శ్రీనివాస్ రావు, ముత్యాల పైడిధర్, రామగౌని మహిధర్ గౌడ్, అల్లాడి రాజేష్, పరకాల సాగర్ గౌడ్, ఉడుత రాజేష్, గాంధర్ల కిరణ్ కుమార్,రమేష్, సంతోష్, సుధాకర్ కాంట్రాక్టర్లు మరియు కాంట్రాక్టు సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

